

చెట్లు నరికివేతపై ఏటీడీవో

# విచారణ

**వార్డెన్ విధులను తొలగింపు**

**ప్రధానోపాధ్యాయుడిపై చర్యలకు నివేదిక**

కారేపల్లి, మార్చి6, ప్రజా జ్యోతి బీ సింగరేణి మండల పరిధిలోని రేలకాయలపల్లి ఆశ్రమ పాఠశాలలో ఏళ్ల తరబడి నీడ ఇస్తున్న చెట్లను నరికి వంట చెరుకు కొరకు ఉపయోగించడంతో పత్రికలలో శీర్షికల కథనం వెలువడింది. ఈ నేపథ్యంలో గ్రామస్తులు సైతం ఐటీడీఏ పీవో, జిల్లా అధికారికి ఫిర్యాదు చేయడంతో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు అసిస్టెంట్ ట్రైబల్ డెవలప్మెంట్ ఆఫీసర్ జహీరుద్దీన్ బుధవారం మండల పరిధిలోని రేలకాయలపల్లి ఆశ్రమ పాఠశాలను సందర్శించి విచారణ చేపట్టారు. నరికిన చెట్లను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులను అడిగి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో వార్డెన్ గా పనిచేస్తున్న డి. వీరన్నను వార్డెన్ విధుల నుంచి తొలగించారు. మద్యం తాగి వస్తున్నాడని ఆరోపణల నేపథ్యంలో ప్రధాన ఉపాధ్యాయుడు కల్తీ కాంతారావు పై సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలనే నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించినట్లు పేర్కొన్నారు.




గురువారం 7-3-2024 పేజీలు : 6

మహిళా పోరాటాలకు స్ఫూర్తినిచ్చిన

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి**




ఖమ్మం మార్చి 6 ప్రజా జ్యోతి :
అఖిల భారత ప్రజాతు ఖమ్మం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం. ఈ సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సదస్సు జరిగింది. ఈ సదస్సుకు బండి పద్మ పిన్నింటి రమ్య అధ్యక్షత వహించగా ముఖ్య వక్తగా మాచర్ల భారతి ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి మాట్లాడారు ప్రపంచ దేశాల్లో ఆనాడు మహిళల పరిస్థితులు ఎంతో దయనీయంగా ఉన్న పరిస్థితుల్లో మహిళా హక్కులకై ఎనిమిది గంటల పని దినాలకై, ఓటు హక్కుకై, పని ప్రదేశాలలో మౌలిక సదుపాయాలకోసం, కనీస వేతనాల ఆనాడు మహిళా నాయకురాలు క్లారా జెట్ కిన్, రోజా లగ్జం బర్గ్, అలెగ్జాండ్రా కొల్లంతాయ్, కృప స్కయా లాంటి 50 దేశాల కమ్యూనిస్టు నాయకురాళ్లు ఎన్నో త్యాగాలు చేసి సాధించుకున్నటువంటి అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8. ఈ మార్చి 8 మహిళా హక్కుల సాధన దినోత్సవం గా ప్రపంచ దేశాల్లోని మహిళలు జరుపుకుంటున్నారు . ఇప్పటికీ మహిళలు రెండవ తరగతి పౌరురాలుగా మన దేశంలో ఉన్నది మహిళా సాధికారత అని చెప్తున్నటువంటి ప్రభుత్వాలు మహిళలకి బడ్జెట్లో, నిధులు కేటాయింపుల్లో వివక్ష చూపడం జరుగుతు%శీ%దని ,అలాగే 33% రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి దాన్ని 2026 అమలు చేస్తావని మాయమాటలు చెబుతున్నటువంటి దుర్మార్గ కేంద్ర ప్రభుత్వ విధానాల్ని ఎండగట్టాలని అన్నారు. మణిపూర్ లాంటి ఘటనలు మహిళల పైన హింస అత్యాచారాలు హత్యలు నేపథ్యంగా పరిపాలన కొనసాగుతా ఉందని అన్నారు.

మిగతా 6లో...

**రైతు నేస్తం కార్యక్రమాన్ని వర్చువల్ గా ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు**



3



ప్రముఖులకు వివాహ ఆహ్వాన పత్రికను

# అందజేసిన ఎంపీ నామ

ఖమ్మం, మార్చి 06 , ప్రజాజ్యోతి
ఈ నెల 15వ తేదీన జరిగే తన రెండో కుమారుడు భవ్య తేజ - శేష మన్నో జ్యోతి ల వివాహానికి హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించాలని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు బుధవారం హైదరాబాద్ లో మాజీ సీఎం కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రువర్యులు కేటీఆర్, తన్నీరు హరీష్ రావు లను వారి వారి స్వగృహాల్లో వ్యక్తిగతంగా కలిసి వివాహ

మిగతా 3లో...

# ఇంటర్ పరీక్షల కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి మార్చి,06 ప్రజా జ్యోతి**
ఇంటర్ మీడియట్ పరీక్షల నిర్వహణ సరళిని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరం ఎన్ఎస్.పి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో ఎంత మంది విద్యార్థులను కేటాయించినది హాజరయిన విద్యార్థులు వివరాలను తెలుసుకున్నారు. విద్యర్ధుల



హాల్‌టికెట్‌తో పోల్చి చూశారు. వేసవి దృ'ష్టా త్రాగునీరు, విద్యుత్ నిరంతరాయంగా ఉండేలా చూడాలన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. చీఫ్ సూపరింటెండెంట్ తో సహా ఇన్విజిలేటర్లు, పరీక్షా నిర్వహణ విధులకు కేటాయించిన ప్రతి ఒక్కరిని తనిఖీ చేసి, లోనికి అనుమతించాలని, సెల్ ఫోన్ ను అనుమతించకూడదని కలెక్టర్ భద్రాతా సిబ్బందిని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ , అధికారులు తదితరులు ఉన్నారు.

# విజయవంతమైన ఫిజియోథెరపీ వైద్య శిబిరం

**చింతకాని, మార్చి 6 (ప్రజా జ్యోతి):**
చింతకాని మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గల దివ్యాంగబాల బాలికలభవిత కేంద్రంలో చిన్నారుల ఉచిత ఫిజియోథెరపీ వైద్య శిబిరం:-. ఈరోజు చింతకానిమండల పరిధిలోని ప్రత్యేక అవసరాలు గల (0-18) 18 సంవత్సరాల లోపు వయసు కలిగిన శారీరక దివ్యాంగ చిన్నారులకు, పుట్టుకతో శరీర వైకల్యం గల చిన్నారులకు, పాక్షిక పక్షవాత సమస్య వలన కూర్చోవడంలోను, నడవడంలోనూ నిలబడడంలోనూ, శరీరంలోని కండరాల మధ్య సరియైన సమన్వయ లేకపోవడం వల్ల, తన పనులు తాను చేసుకోవడంలో ఇబ్బంది పడే చిన్నారులకు, మండల విద్యాశాఖ అధికారి శ్రీ గౌరవ మోదుగు శాంసన్ గారి పర్యవేక్షణలో ఉచితంగా, తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష అభియాన్ వారి సహాయ సహకారంతో ఈరోజు లచ్చ గూడెం గ్రామంలోని హై స్కూల్ ప్రాంగణం లోని భవిత కేంద్రంలో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ప్రత్యేక అవసరాలు గల బాల బాలికలు వారి తల్లిదండ్రులతో



హాజరయ్యారు, ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపీ వైద్యురాలు డాక్టర్ జీ .వసంత, మండల దివ్యాంగ చిన్నారుల సమన్వయకర్తలు, కవికొండల శ్రీనివాస్ కృష్ణారావు, ఐ ఈ ఆర్ పి, భూక్యాదస్లి , కేర్ గివర్, ఏ, లలిత కుమారి, అంగన్వాడి ఆయా లచ్చమ్మ పాల్గొన్నారు, చిన్నారి దివ్యాంగ బాల బాలికలకు ప్రభుత్వం ద్వారా లభించే అన్ని పథకాల గురించి మరింత సమాచారం కొరకు ఈ క్రింది వారిని సంప్రదించగలరు కేఎస్ కృష్ణారావు:6302504078, బీ.దస్లి:-9701611706%ు% డాక్టర్ జీ వసంత:-9618608929

# 400 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత : వైరా ఏసీపీ




**ఖమ్మం క్రైమ్, మార్చ్ 06, ప్రజాజ్యోతి**
ప్రజా పంపిణీ బియ్యంతో దందా చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని వైరా ఏసీపీ రహెమాన్ అన్నారు. బోనకల్లు పోలీస్ స్టేషన్ పరిధిలోని రవినూతల వద్ద అక్రమంగా రవాణా చేస్తున్న 400 బస్తాల రేషన్ బియ్యాన్ని బోనకల్లు ఎస్సై మధుబాబు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు బోనకల్లు పోలీస్ అధికారులు వాహనాలను తనిఖీ చేస్తుండగా జగ్గయ్యపేట నుంచి రాజమండ్రికి వెళ్తున్న లారీని తనిఖీ చేశారు. %ూ్రా16ు%6599 నెంబర్ గలలారీలో అక్రమంగా తరలిస్తున్న సుమారు 400 బస్తాలు /ఇరువై టన్నుల రేషన్ బియ్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ బియ్యం ఎక్కడి నుంచి సేకరించి ఎక్కడికి తీసుకెళ్తున్నారు. ఎవరు ఈ పనికి పురామయించారు అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారని, ప్రాథమికంగాషేక్ మస్తాన్ 30 సం, డ్రైవర్ జగ్గయ్యపేట. - షేక్ ఇనౌతుల్లా 40 సం, యజమాని %తీ/శీ% జగ్గయ్యపేట. ఆర్గనైజర్ ఆత్మకూరి జగదీష్ %తీ/శీ% ఖమ్మం. పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలనే పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు పోలీసులు అధికారులు అక్రమ వ్యాపారులపై ఉక్కుపాదం మోపుతున్నామని తెలిపారు. అక్రమ వ్యాపారం చేస్తున్న నిర్వాహకులపై కేసు నమోదు చేయడంతో పాటు తరచూ నేరం చేస్తూ పట్టుబడితే పీడీ యాక్ట్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర సరిహద్దు రవాణాపై నిఘా పెట్టామని, తనిఖీలు ముమ్మరం చేశామని ఇలాంటి అక్రమార్కులపై కఠినంగా వ్యవహరిస్తామనివెల్లడించారు.

# వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

### శిక్షణ కలెక్టర్ మాయాంక్ అగర్వాల్



ముదిగొండ మార్చి 06(ప్రజా జ్యోతి)
శిక్షణ కలెక్టర్ మయాంక్ అగర్వాల్ ముదిగొండ,న్యూలక్ష్మీపురం గ్రామాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈసందర్భంగా పంచాయతీల పరిధిలో మంచినీటి సరఫరా,చేతి బోర్డులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాబోయే వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. న్యూలక్ష్మీపురం, కస్తూర్బాగాంధీ జూనియర్ కళాశాల ప్రక్కన ఓపెన్ వెల్,ఎస్సీ కాలనీలోని చేతిపంపులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో త్రాగునీటి ఎద్దడి రాకుండా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ యస్.శ్రీధరస్వామి,ఎంపిఓ పి.సూర్యనారాయణ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఇస్సాంపల్లి విజయరాజు, పంచాయతీ కార్యదర్శి పి.సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డుకు శంకుస్థాపన



**చింతకాని మార్చి 6 (ప్రజా జ్యోతి)**
ఈరోజు చింతకాని మండలం చిన్న మండవ గ్రామంలో మధిర నియోజకవర్గ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం, విద్యుత్, ఆర్థిక శాఖ మంత్రివర్యులు గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్క గారి ద్వారా మంజూరైన 9 లక్షల రూపాయల ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ నిధులతో.. చింతకాని ఎంపీపీ కోపూరి పూర్ణయ్య,పంచాయతీ సెక్రెటరీ పురుషోత్తం.సీసీ రోడ్లకు శంకుస్థాపన చేయడం జరిగింది. ?ఈ కార్యక్రమం లో...చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు, కిసాన్ సెల్ అధ్యక్షుల కొప్పుల గోవిందరావు, నారపోగు కొండలరావు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పచ్చగాని వెంకటరాముల్ , సిపిఐ నాయకులు తుపాకుల లక్ష్మీ నారాయణ, చేపల సొసైటీ ప్రెసిడెంట్ తుపాకుల సైదులు, వలపట్ల రమేష్, మొగిలి వెంకటేశ్వర్లు, పచ్చగాని సతీష్, ఆత్మకూరు రవికుమార్, బండి అప్పారావు, అర్వికొట్ల ఏసోబు, చిన్న మండవ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె దవాఖానని ఆకస్మిక తనిఖీ చేసిన చింతకాని ఎంపీపీ కోపూరి పూర్ణయ్య



**చింతకాని మార్చి 6 (ప్రజా జ్యోతి)**
మండల పరిధిలోని చిన్నమండవ గ్రామంలో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖానని ఆకస్మిక తనిఖీ చేసిన కోపూరి పూర్ణయ్య, వారితో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, నారపోగు కొండలరావు ,పరచగాని సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## టిప్పర్ ఢీ:యువకుడు మృతి



**ముదిగొండ మార్చి 06(ప్రజా జ్యోతి)**
యడవల్లిలక్ష్మీపురం (పాతలక్ష్మీపురం) నుండి ముదిగొండ వైపు వస్తున్న టిప్పర్ ను కూసుమంచికు చెందిన పెండ్ర రాము(30) అనే యువకుడు ముదిగొండ నుండి కూసుమంచి వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా టిప్పర్ ఢీకొట్టడంతో బైక్ నుండి రోడ్డుపై కింద పడి పడటంతో తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు.పోలీసులు కేసు నమోదు చేశారు.

## ప్రముఖులకు వివాహా ఆహ్వాన పత్రికను అందజేసిన ఎంపీ నామ



**ఖమ్మం, మార్చి 06, ప్రజాజ్యోతి**
ఈ నెల 15వ తేదీన జరిగే తన రెండో కుమారుడు భవ్య తేజ – శేష మన్విో జ్యోతి ల వివాహానికి హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించాలని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు బుధవారం హైదరాబాద్ లో మాజీ సీఎం కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రువర్యులు కేటీఆర్, తన్నీరు హరీష్ రావు లను వారి వారి స్వగృహాల్లో వ్యక్తిగతంగా కలిసి వివాహా మహోత్సవ పత్రికను అందజేసి, ఆహ్వానించారు. కుటుంబ సమేతంగా వచ్చి కొత్త జంటను దీవించాలని నామ నాగేశ్వరరావు ఈ సందర్భంగా వారిని కోరారు. నామ వెంట వారిద్దరి కుమారులు నామ పృద్వీ తేజ, నామ భవ్య తేజ ఉన్నారు.

## సురేందర్ రెడ్డి కు ఘన సన్మానం




**కారేపల్లి, మార్చి6, ప్రజా జ్యోతి:**
ఇన్సూరెన్స్ రంగంలో ప్రతిష్టాత్మకమైన ఎం.డి.ఆర్.టి ఏజెంట్ గా ఐదోసారి అర్హత సాధించిన సింగరేణి మండలానికి చెందిన సీనియర్ ఎల్ఐసి ఏజెంట్ ఇందుర్తి సురేందర్ రెడ్డిని ఎల్ఐసి సంస్థ వరంగల్ డివిజన్ సీనియర్ డివిజనల్ మేనేజర్ ఎం.సుబ్రహ్మణ్యన్ వరంగల్ లో బుధవారం ఘనంగా సన్మానించారు. ప్రపంచవ్యాప్తంగా అన్ని ఇన్సూరెన్స్ కంపెనీల ఏజెంట్ల తో జరిగే మిలియన్ డాలర్ రౌండ్ టేబుల్ (ఎం.డి.ఆర్.టి) సమావేశానికి లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వరంగల్ డివిజన్ నుండి అర్హత సాధించిన ఏజెంట్ల తో వరంగల్ లో ఆ సంస్థ అధికారులు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సీనియర్ డివిజనల్ మేనేజర్ సుబ్రహ్మణ్యన్ సురేందర్ రెడ్డి కి జ్ఞాపిక అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ బస్వరాజు ప్రసాద్, మేనేజర్ సేల్స్ చిరంజీవి,ప్రొడక్ట్ మేనేజర్ సి. హెచ్.ఎన్.ఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతు నేస్తం కార్యక్రమాన్ని వర్చువల్ గా ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు



**ఖమ్మం మార్చి06 ప్రజాజ్యోతి**
బుధవారం హైద్రాబాదు నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలో ఒక రైతు వేదిక వద్ద వీడియో కాన్ఫరెన్స్ వ్యవస్థ ఏర్పాటు చేసి డిజిటల్ ప్లాట్ ఫారం ద్వారా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం రైతుల ముంగిట అందించే రైతు నేస్తం కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఏ.రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ మల్లు బట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావులు రైతు నేస్తం కార్యక్రమం వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఏ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రైతు సమస్యలను క్షేత్ర స్థాయిలో తెలుసుకుంటూ వారి సమస్యలకు పరిష్కారం చూపేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వినూత్న రీతిలో రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. పంట వేసే సమయంలో రైతులకు వచ్చే సమస్యలను దృష్టిలో పెట్టుకుని వారికి తగిన సలహాలు, సూచనలు అందించడం జరుగుతుందని తెలిపారు. శాస్త్రవేత్తలు, అధికారులు, రైతుల మధ్య ప్రత్యక్ష పరస్పర విషయ మార్పిడికి రైతు వేదికలలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ వ్యవస్థతో జూమ్, యూట్యూబ్ లైవ్ ద్వారా లింక్ చేయడం జరుగుతుందని తెలిపారు. శాస్త్రవేత్తలు రైతులతో క్షేత్రస్థాయి సమస్యలపై ముఖాముఖిగా చర్చించి, అవసరమైన సలహాలు అందిస్తారని, ముందస్తుగా రాష్ట్రవ్యాప్తంగా 110 రైతు వేదికలలో ఈ వ్యవస్థ ఏర్పాటు చేశామని, దశలవారీగా ప్రతి రైతు వేదికలో ఈ వ్యవస్థ తీసుకొని వస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. రైతుల పొలాలు దున్నడం నుంచి పంట చేతికి వచ్చి మార్కెటింగ్ చేసే వరకు ప్రతి దశలో రైతులకు సహకారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, రైతులకు లాభసాటి ధరలు లభించేలా చూస్తుందని అన్నారు. రైతు భరోసా, రుణమాఫీ, విత్తనాలు అందుబాటులోకి తీసుకురావడం, ఐకెపి సెంటర్ల ద్వారా పంట కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ నేలలపై దాదాపు 26 రకాల పంటలు సాగు చేసుకునే అవకాశం ఉందని, వరి, పత్తి, మిర్చి వంటి పంటలకు పరిమితం కాకుండా ఇతర పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని, పంట మార్పిడి విధానాన్ని అమలు చేయాలని, తక్కువ పెట్టుబడితో రైతులకు అధిక లాభాలు వచ్చేలా అవసరమైన సహకారం అందించేందుకు రైతు నేస్తం కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు. రైతుల కోసం ప్రభుత్వం పంటల భీమా పథకాన్ని తీసుకొని వస్తుందని, కరువు, వరద వంటి పరిస్థితులలో పంట నష్టం జరగకుండా పంటల భీమా పథకం ఉపయోగపడుతుందని అన్నారు.రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు.రఘునాధపాలెం మండలం వి.వి.పాలెం రైతు వేదిక నుండి జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులు, రైతులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతికత పరిజ్ఞానం రైతుల ముంగిటకు అందిస్తూ తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు రైతులకు అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. రైతులు సాగు చేసే ప్రతి దశలో ప్రభుత్వం అండగా ఉంటుందని, రైతులకు అవసరమైన సాంకేతిక శాస్త్ర పరిజ్ఞానం ఎప్పటికప్పుడు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల, డి.సి.ఓ. వి. మురళీధర్ రావు, డి.పి.ఓ. హరికిషన్, ఎ.డి. ఫిషరీస్ ఆంజనేయ శర్మ, ఎల్.డి.ఎం. శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ ఏ.ఈ.ఓ లు, ఏ.ఓ.లు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యల పరిష్కారాలు,సరికొత్త వ్యూహాలపై సర్కారు దృష్టి

**- రైతు వేదికల ద్వారా నేరుగా రైతులకు ఆన్లైన్ శిక్షణ - రైతునేస్తం పేరుతో వీడియో కాన్ఫరెన్స్**



బోనకల్, మార్చి 06, ప్రజా జ్యోతి:మండల పరిధిలోని బోనకల్ రైతు వేదిక నందు దృశ్యశ్రవణ (వీడియో కాన్ఫరెన్సింగ్) సేవలను రైతునేస్తం పేరుతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి బుధవారం సచివాలయం నుంచి వర్చువల్ విధానంలో ప్రారంభించారు.రాష్ట్రవ్యాప్తంగా 2601 రైతు వేదికలు ఉండగా. వీటిలో 'రియల్ టైమ్ సొల్యూషన్ ద్వారా డిజిటల్ ప్లాట్‌ఫాం' ప్రాజెక్టు కింద ప్రయోగాత్మకంగా మొదటి విడత 110 కేంద్రాల్లో ఈ వ్యవస్థను ఏర్పాటు చేశారు. తెలంగాణ స్టేట్ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ దీనికి పరికరాలు సమకూర్చింది. టీఫైబర్, బీఎస్ఎన్ఎల్‌లు కనెక్టివిటీ కేబుల్ నెట్‌వర్క్‌ను సమకూర్చాయి. వచ్చే ఉగాది నాటికి మిగిలిన అన్ని రైతువేదికల్లో ఈ వ్యవస్థను అనుసంధానం చేయాలని నిర్ణయించారు.శాస్త్రవేత్తలు, అధికారులు,రైతుల మధ్య ప్రత్యక్ష, పరస్పర విషయ మార్పిడికి జూమ్, యూట్యూబ్ లైవ్ ద్వారా రైతువేదికలకు లింక్ చేస్తారని తెలిపారు. శాస్త్రవేత్తలు, విస్తరణ అధికారులతో క్షేత్రస్థాయి సమస్యలపై ముఖాముఖిగా చర్చిస్తారని చెప్పారు. డిజిటల్ సేవలలో భాగంగా శాస్త్రవేత్తలు, నిపుణులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని చెప్పారు. రైతు వేదికల్లో ప్రతి మంగళవారం,శుక్రవారం రైతులకు నేరుగా ఆన్‌లైన్‌లో శిక్షణ ఇస్తారని వివరించారు.ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి సి.హెచ్.వెంగమాంబ,ఏడీఏ మధిర కొంగర వెంకటేశ్వరరావు,మండల వ్యవసాయ అధికారులు సర్వసుద్ది సరిత, డీఎస్ కే శ్రీనివాసరావు,కొండూరి విజయభాస్కర్ రెడ్డి (ఎర్రుపాలెం),పల్లెల నాగయ్య(చింతకాని),అనిల్ కుమార్(సాంకేతిక), వ్యవసాయ విస్తరణ అధికారులు, వైస్ ఎమ్ పీపీ గుగులోత్ రమేష్ వివిధ గ్రామాల రైతులు హాజరయ్యారు.

# వారెవ్వా ! ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు

**- ఓ నిరుపేద యువకుని విజయం - విశ్వశాంతి లో ఈ విద్యార్థి కి ఘన సత్కారం**




**సత్తుపల్లి, మార్చి7(ప్రజా జ్యోతి)** ప్రతి విద్యార్థి తాను చదువుకున్న పాఠశాలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యే స్థాయికి ఎదగాలని విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు అన్నారు. సత్తుపల్లి మండలం రామనగరం గ్రామానికి చెందిన కాట్రాల మధు విశ్వశాంతి విద్యాలయంలో 2016 లో పదవ తరగతి వరకు చదివారు . ఇటీవల నిర్వహించిన పోటీ పరీక్షలకు హాజరై ఒకేసారి ఓపెన్ క్యాటగిరిలో మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాడు .ఈనెల నాలుగో తేదీన ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకునిగా నియామక పత్రం అందుకున్నాడు. ఈ సందర్భంగా బుధవారం విశ్వశాంతి విద్యాలయంలో ఉపాధ్యాయులు శాలువా, జ్ఞాపకాలతో మధును ఘనంగా సత్కరించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఒక్క ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే కష్టం. అలాంటిది ఓపెన్ క్యాటగిరిలో మూడు ఉద్యోగాలు సాధించటం విశేషమని ప్రిన్సిపల్ నాగేశ్వరరావు అభినందించారు. ఇటీవల జరిగిన కానిస్టేబుల్, గ్రూప్ 4, గురుకుల డిగ్రీ కాలేజ్ లెక్చరర్ పోస్టులకు సంబంధించిన పరీక్షల్లో అగ్ర శ్రేణి ఫలితాలు సాధించి ఆ పోస్టులకు అర్హత సాధించాడు.

మధు గత సంవత్సరం గ్రూప్ 1 ప్రిలిమ్స్ కంప్లీట్ చేసి మెయిన్స్ ప్రిపేర్ అయాడు. ,గ్రూప్4 లో ఖమ్మం జిల్లా స్థాయిలో 25వ ర్యాంకు సాధించినట్లు తెలిపాడు. మధు తండ్రి వెంకట్రామయ్య రామనగరం గ్రామంలో రెండు ఎకరాల రైతు. పాలిటెక్నిక్ డిప్లమా అనంతరం ఓపెన్ డిగ్రీ పూర్తి చేసి ఆ తర్వాత ఉస్మానియా యూనివర్సిటీలో పొలిటికల్ సైన్స్ లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశాడు.

# సిపిఎం నాయకులు దారెల్లి నాగేశ్వరరావుకి పొన్నం ఘన నివాళి



**బోనకల్,మార్చి 06, ప్రజా జ్యోతి:**
మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ నాయకులు దారెల్లి నాగేశ్వరరావు ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందారు.సిపిఎం పార్టీ గ్రామ నాయకులు సెలమల అజయ్ అధ్యక్షతన సంస్మరణ సభ బుధవారం నాడు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పోన్నం వెంకటేశ్వరావు హాజరై దారెల్లి నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.సంస్మరణ సభలో పొన్నం వెంకటేశ్వరావు మాట్లాడుతూ సిపిఎం సభలు ఎక్కడ జరిగిన ముందుండే వ్యక్తి దారెల్లి నాగేశ్వరరావు అని అలాంటి వ్యక్తి మన మధ్యన లేకపోవడం బాధాకరమని అన్నారు. క్రమశిక్షణ కలిగిన పార్టీ కార్యకర్తను కోల్పోవడం పార్టీకి ఎస్సీ కాలనీ చాలా నష్టమని తెలిపారు.ఇటీవలే కాలంలో నాగేశ్వరరావు తండ్రి చనిపోవడం ఆ తరువాత అతనికి ఆరోగ్యం క్షీణించి మన నుంచి దూరం కావడం జరిగిందని అన్నారు.దారెల్లి నాగేశ్వరరావు కుటుంబానికి సిపిఎం పార్టీ అండగ ఉంటుందనీ అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు బంధం శ్రీనివాసరావు, మండల కమిటీ సభ్యులు పి. వెంకటేశ్వరావు,సిపిఎం పార్టీ గ్రామ మాజీ సర్పంచ్ బూసి వెంకటేశ్వర్లు, కెవిపిఎస్ మండల నాయకులు యేసుపోగు బాబు, సిపిఎం పార్టీ గ్రామ సెక్రెటరీ బండి శ్రీనివాసరావు,బోయినపల్లి పున్నయ్య,చలమల హారిశ్వరరావు,కొండేటి అప్పారావు,తోటకూర మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ స్వగృహ జలజ టౌన్షిప్ ఆస్తుల ఖచ్చితమైన ధర నిర్ణయానికి ప్రతిపాదనలు పంపిన జిల్లా కలెక్టర్ వి పి గౌతం



**ఖమ్మం మార్చి ప్రతినిధి 06 ప్రజా జ్యోతి**
రాజీవ్ స్వగృహా జలజ టౌన్షిప్ ఆస్తులను ఖచ్చితమైన ధరల నిర్ణయానికి ప్రతిపాదనలు సమర్పించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ పేర్కొన్నారు. బుధవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లిలో గల జలజ టౌన్షిప్ (రాజీవ్ స్వగృహ) గృహసముదాయాల ఆస్తులను ధరలు నిర్ణయించడానికి జిల్లా కలెక్టర్/ చైర్మన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ మార్గదర్శకాలపై రాజీవ్ స్వగృహ కార్పోరేషన్ లిమిటెడ్, రెవెన్యూ, మున్సిపల్, ఆర్.అండ్.బి, రిజిస్ట్రేషన్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న 8 టవర్స్ (576), ఫ్లాట్స్, ఖాలీస్థలాన్ని 2013లో పనిచేపట్టబడి అసంపూర్తిగా ఉన్నటువంటి వాటి విలువను నిర్ధారించేందుకు ఏర్పాటు చేసిన సమావేశంలో కూలంకషంగా చర్చించి తదుపరి చర్య నిమిత్తం సంబంధిత ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించేందుకు కమిటి ఆమోదం తెలిపడం జరిగిందన్నారు.నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, రాజీవ్ స్వగృహ కార్పోరేషన్ ఎస్.ఈ సి.భాస్కర్‌రెడ్డి, ఆర్.అండ్.బి ఎస్ఈ శ్యాంప్రసాద్, జాయింట్ సబ్ రిజిస్ట్రార్ పద్మ, ఖమ్మం రెవెన్యూ డివిజనల్ అధికారి జి.గణేష్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్‌గోపాల్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు సమావేంలో పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి



**కారేపల్లి మార్చ్ 6, ప్రజా జ్యోతి:**
తెగుళ్ల నివారణలో రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల అన్నారు. సింగరేణి మండలంలోని కొత్త తండా, లాల్ తండా గ్రామాల పరిధిలోని పోడు భూములలో పంటల నమోదు కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ నిర్మల బుధవారం పరిశీలించారు. రైతుల సాగుచేసినటువంటి పంటల యొక్క వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పోడు భూములలో రైతులు సాగు చేసినటువంటి పెసర పంటలను పరిశీలించి పేను బంక, మచ్చల పురుగు యొక్క నివారణ చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే. ఉమామహేశ్వర్ రెడ్డి, ఉసిరికాయలపల్లి ఏఈఓ ప్రమీల, రైతులు పాల్గొన్నారు.

## నేటి సమావేశాన్ని విజయవంతం చేయండి

**పెద్ద బోయిన ఉమాశంకర్**




**కారేపల్లి, మార్చి 6, ప్రజా జ్యోతి:**
నేడు గురువారం ఉదయం 10 గంటలకు ఖమ్మం మామిళ్లగూడెం లోని వి వి సి ఫంక్షన్ హాల్ లో ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని సింగరేణి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెద్దబోయిన ఉమాశంకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు . ఆయన మాట్లాడుతూ ఈ సమావేశానికి టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు హాజరవుతారు.ఈ కార్యక్రమానికి సింగరేణి మండలంలోని మండల ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత

**బియ్యంతో పాటు వాహనాన్ని అదుపులోకి తీసుకొన్న పోలీసులు**

కారేపల్లి, మార్చి6, ప్రజా జ్యోతి: అక్రమంగా తరలించేందుకు మినీ లారీలో సిద్ధంగా ఉంచిన రేషన్ బియ్యాన్ని స్థానిక ఆర్ ఐ, జార్జి తోపాటు ఎస్సై ఎన్. రాజారాం అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు.బుధవారం మండల పరిధిలోని కొమ్ముగూడెం గ్రామంలో అక్రమంగా మినీ లారీలో లోడ్ చేసి తరలించేందుకు సిద్ధంగా ఉన్న రేషన్ బియ్యాన్ని విశ్వసనీయ సమాచారం మేరకు రెవిన్యూ ఆర్ ఐ జార్జ్, ఎస్సై రాజారామ్ అక్కడికి చేరుకొని బియ్యం తో పాటు మినీ లారీని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## ఎమ్మెల్యేను సన్మానించిన బొడ్డు వెంకటేశ్వరరావు, రామ్ లక్ష్మణ్

**తల్లాడ, మార్చి 6 (ప్రజా జ్యోతి న్యూస్):**



సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ను తెలంగాణ ఉద్యమ నాయకులు బొడ్డు వెంకటేశ్వరరావు, బొడ్డు రామ్ లక్ష్మణ్ సోదరులు సన్మానించారు. బుధవారం తల్లాడ మండలంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల నిమిత్తం తల్లాడకు వచ్చిన ఎమ్మెల్యేను వారు శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా సన్మానించినట్లు తెలిపారు. సన్మానించిన వారిలో నాయకులు అనుమల కృష్ణ కూడా ఉన్నారు.

## ఎంపీ వద్దిరాజును సత్కరించిన రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధి రెడ్డి



ఖమ్మం మార్చి 6 ప్రజా జ్యోతి

రాజ్యసభకు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికైన వద్దిరాజు రవిచంద్రను సహచర సభ్యులు డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి సత్కరించారు.ఎంపీ రవిచంద్రను బుధవారం రాత్రి హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని ఆయన నివాసంలో డాక్టర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.అలాగే, ఎంపీ వద్దిరాజుకు ఆర్టీసీ మాజీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్,బీఆర్ఎస్ నాయకులు గాలి అనిల్ కుమార్ లు శుభాకాంక్షలు చెప్పారు.

## తప్పిపోయిన వృద్ధురాలిని బంధువుల కు అప్పగించిన ఏ హెచ్ టి యు

**ఖమ్మం మార్చి 6 ప్రజా జ్యోతి**



వరంగల్ జిల్లా దంతాలపల్లి మండలం కుమ్మరి కుంట్ల గ్రామానికి చెందిన కరుణపాక వీరమ్మ అనే వృద్ధురాలు తప్పిపోయి కరుణగిరి ప్రాంతంలో సంచరిస్తుండగా యాంటీ హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్ బాధ్యులు నరసింహారావు గారు గమనించి ఆమెను చేరదీసి వివరాలు అడిగి తనది వరంగల్ జిల్లా అని తెలుసుకొని అక్కడి దంతాలపల్లి పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించి గ్రామ సర్పంచి ద్వారా వృద్ధురాలు కుమారుల వివరాలు తెలుసుకొని వారికి సమాచారం అందించగా వృద్ధురాలి కూతురు వైరా గ్రామంలో ఉంటుందని తెలుసుకొని వారి మనవడికి సమాచారం అందించి తగిన ఆధారాలను తీసుకుని రమ్మనగా వారు రాగానే వాటిని పరిశీలించి రుజువు పరుచుకొని వృద్ధురాలిని మనవడికి అప్పగించడం జరిగింది అని యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ సిఐ బి బాలాజీ నాయక్ తెలిపారుసదరు వృద్ధురాలు కూతురును చూడడానికి వచ్చే క్రమంలో తప్పిపోయినట్లుగా తెలిపారుఈ కార్యక్రమంలో యాంటీ హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్ బాధ్యులు నరసింహారావు ,భాస్కర్ ఏఐడి సంస్థ కోఆర్డినేటర్ శ్రీనివాస్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు రమాబాయి, సావిత్రిబాయి పూలే ను ఆదర్శంగా తీసుకోవాలి



ఖమ్మం మార్చ్ 6 ప్రజా జ్యోతి. మహిళలు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సతీమణి రమాబాయి , పూలే మహనీయుడు భార్య సావిత్రిబాయి పూలే ను ఆదర్శంగా తీసుకొని తమ భావి జీవితానికి పునాదులు వేసుకోవాలని ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ స్వర్ణకుమారి , సీనియర్ లెక్చరర్ విజయలక్ష్మి పిలుపునిచ్చారు. బుధవారం నగరంలోని జిల్లా పరిషత్ సమావేశం మందిరంలో వీరనారి సావిత్రిబాయి పూలే మహిళా సంఘం ఆధ్వర్యంలో రమాబాయి సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రపై వివిధ ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో, విజేతలుగా నిలిచిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలకు గాను విద్యార్థులకు నగదు పురస్కారాలతో పాటు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వీరనారి సావిత్రిబాయి పూలే మహిళా సంఘం అధ్యక్షురాలు పి ఆర్ దేవీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు ప్రసంగిస్తూ.. రమాబాయి సావిత్రిబాయి పూలే జీవితంలో నుండి నేటి మహిళలు నేర్చుకోవాల్సింది ఎంతో ఉందని, వారి జీవిత చరిత్ర స్ఫూర్తితో ముందడుగు వేయాలని పేర్కొన్నారు. ప్రముఖ వైద్యురాలు, నోడల్ ఆఫీసర్ డాక్టర్ ప్రేమలత ,ఖమ్మం సఖి సెంటర్ అడ్మిన్ సరిత మాట్లాడుతూ మహిళల సమస్యలకు పరిష్కారం సమస్యలను ఎదుర్కోవటమేనని స్పష్టం చేశారు. మహిళలకు ప్రభుత్వపరంగా ఆదుకోవడానికి ఎన్నో చట్టాలు ఉన్నాయని వివరించారు. రమాబాయి సావిత్రిబాయి పూలేలు ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో కూడా తమను తాము తీర్చిదిద్దుకోవడమే కాకుండా సమాజాన్ని మార్చడానికి చేసిన కృషి ఎనలేని దన్నారు. ఈ సందర్భంగా సభ వేదికపై ఆశీస్సులు అయిన ప్రముఖులు డాక్టర్స్ స్వర్ణ కుమారి, డాక్టర్ ప్రేమలత ,సీనియర్ లెక్చరర్ విజయలక్ష్మి , సఖి అడ్మిన్ సరిత, అడ్వకేట్, సామాజిక ఉద్యమ కారిని షేక్ నజీమా , జర్నలిస్ట్ మధులత లను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి,వారికి మెమొంట్లను బహుకరించారు. తొలుత రమాబాయి, సావిత్రిబాయి, ఫాతిమా షేక్, చాకలి ఐలమ్మ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో వీరనారి సావిత్రిబాయి పూలే మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి ఉపేంద్ర బాయ్ , సంఘం నాయకులు సత్యవతి ,అనంతలక్ష్మి, రమ్య ,ఝాన్సీ, జ్యోతి, మణి,సునీత ,నాగలక్ష్మి ,స్పందన ,నాగేంద్ర ,భవాని, పద్మ ,ప్రసన్న ,విజయ, సరోజిని, ఉష , శ్రీదేవి, త్రివేణి , బద్రు నాయక్ , నరేంద్ర,జంగిపల్లి రవి, రాజేష్ నాయక్, రవీందర్ నాయక్, నాగభూషణం, వీరన్న, ప్రకాష్, మోహన్, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## డిడి ఛానల్ నేషనల్ కాంపిటీషన్లో ఖ్యాతిని చాటి చెప్పిన కొమ్ము రమని సత్కరించి అభినందించిను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**ఖమ్మం మార్చ్ 6 ప్రజా జ్యోతి**



ఖమ్మం జిల్లా సుబ్లేడ్ గ్రామానికి చెందిన ప్రముఖ నేషనల్ జానపద గాయని ఇటీవల ముంబైలో డిడి ఛానల్ దూరదర్శన్ కేంద్రం వారు నిర్వహించిన నేషనల్ కాంపిటీషన్లో పాల్గొని తెలంగాణ ఖ్యాతిని చాటి చెప్పిన కొమ్ము రమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శాలువతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఫక్రుద్దీన్ కళాబృందం మరియు రాష్ట్ర అధ్యక్షులు వెంకన్న , జిల్లా కార్యదర్శి వీరాచారి , అమృత రావు, పొన్నేకల్లు చారి, వెంకట్ రాజు , గాయకులు పెదపాక విజయకుమార్ , సుందర్ రావు , అప్పారావు , నాగేశ్వరరావు , మెహబూబ్ రెడ్డి లు అభినందించారు.

## తల్లాడ మండలంలో విస్తృతంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి అభివృద్ధి కార్యక్రమాలు

**తల్లాడ, మార్చి 6 (ప్రజా జ్యోతి న్యూస్):**



తెలంగాణలో నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామని సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పేర్కొన్నారు. బుధవారం తల్లాడ మండలంలో 3.50 కోట్ల అభివృద్ధి పనులకు ఆమె శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. పినపాక, మంగాపురం, నారాయణపురం, మల్లవరం, అన్నారుగూడెం, రామచంద్రపురం గ్రామాల్లో ప్రారంభోత్సవాలు ఆమె చేతులమీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నారుగూడెంలో మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాకు చెందిన రాష్ట్ర మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుల సహకారంతో పట్టుబట్టి నియోజకవర్గానికి అధికంగా నిధులు తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ ఒక్క రోజే తల్లాడ మండలంలో 3న్నర కోట్లకు ప్రారంభం చేశానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు కూడా హామీలను అమలు చేసుకుంటూ వస్తుందన్నారు. 5వ హామీగా ఈ నెల 11న భద్రాచలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని లాంచనంగా ప్రారంభిస్తారని తెలిపారు. నియోజకవర్గానికి కూడా గృహలక్ష్మీ ద్వారా 3500 ఇండ్లు మంజూరయ్యాయని, అర్హులైన పేదలను గుర్తించి వారికి అందస్తామని తెలిపారు. ప్రభుత్వం పెద్దలందరితో మాట్లాడి రానున్న రోజుల్లో కూడా అందరి సహకారంతో సత్తుపల్లి నియోజక వర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దానని సందర్భంగా ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండపల్లి శ్రీదేవి, పంచాయతీరాజ్ ఏఈ అశోక్, ఎస్సై కొండలరావు, ఎంపీటీసీలు దగ్గుల రఘుపతి రెడ్డి, గోవిందు విజయమ్మ, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, మాజీ సర్పంచులు మారెళ్ళ మమత, పొట్టేటి సంధ్యారాణి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మారెళ్ళ లక్ష్మణరావు, దుండేటి వీరారెడ్డి వేమిరెడ్డి, కృష్ణారెడ్డి, గుర్రం శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షుడు దగ్గుల నాగిరెడ్డి, బొడ్డు వెంకటేశ్వరరావు, బొడ్డు రామ్ లక్ష్మణ్, పస్తం గురుస్వామి, మాజీ ఎంపిటిసి తాళ్ల జోసెఫ్, తుమ్మలపల్లి రమేష్, మారెళ్ళ మల్లికార్జునరావు, మాజీ ఉపసర్పంచ్ గోవిందు భాగ్యమ్మ, పొన్నం కృష్ణయ్య, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కోసూరు వెంకటేశ్వరరావు, గోవిందు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను అడ్డుకున్న గ్రామస్తులు



**ఖమ్మం అర్బన్ మార్చి 6 ప్రజా జ్యోతి**

ఖమ్మం అర్బన్ మండల పరిధిలోని ద్వంశలపురం గ్రామం వద్ద నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను రామకృష్ణాపురం ద్వంసలపురం గ్రామస్తులు బుధవారం నాడు అడ్డుకున్నారు. దంశలపురం వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవేకు విజయవాడ ఖమ్మం రోడ్లకు ఎగ్జిట్ పాయింట్ ఇవ్వాలని గత కొంతకాలంగా రామకృష్ణాపురం తదితర గ్రామాల ప్రజలు గ్రీన్ ఫీల్డ్ హైవే అధికారులతో పోరాటానికి దిగారు . ఈ క్రమంలో గ్రీన్ ఫీల్డ్ హైవే అధికారులు నిర్మాణ పనులను తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ విషయాన్ని సంబంధిత నిర్వాహకులు నేషనల్ హైవే అథారిటీ అధికారులకు విన్నవించారు. అయినప్పటికీ నేషనల్ హైవే అధికారులు స్థానికుల విన్నపాన్ని పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా నిస్సిగ్గుగా సదరు ప్రాంత ప్రజలకు అన్యాయం చేసే విధంగా బుధవారం నాడు యదేచిగా నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న రామకృష్ణాపురం గ్రామస్తులు కురుగుంట్ల రవీందర్ రెడ్డి, పిన్నెల్లి శ్రీనివాస్, వాకా సీతారాం రెడ్డి నేతృత్వంలో సుమారు వందమంది రామకృష్ణాపురం గ్రామస్తులు గ్రీన్ఫీల్డ్ అయిపోయింది నిర్మాణ పనులను అడ్డుకొని నిరసన తెలిపారు. ఈ విషయాన్ని తెలుసుకున్న గ్రీన్ ఫీల్డ్ అధికారులు గ్రామస్తులకు కలిసి చర్చలు చేసేందుకు ప్రయత్నం చేశారు. అయినప్పటికీ రామకృష్ణాపురం గ్రామస్తులు ఎట్టి పరిస్థితుల్లో తాము ఎగ్జిట్ పాయింట్ ఇచ్చేవరకు నిర్మాణ పనులు చేయనీయమని తేల్చి చెప్పారు. ఎనిమిదో తారీఖు నాడు మహాశివరాత్రి సందర్భంగా ఇక్కడ సమీప గ్రామంలో మహాశివరాత్రి నవరాత్రులను అనంతరం చుట్టుపక్కల అన్ని గ్రామాల ప్రజలతో కూడుకొని భారీ స్థాయిలో ఎటువంటి రాకపోకలు నిర్మాణ పనులు నిర్వహించకుండా పూర్తి స్థాయిలో నిర్మాణ పనులకు ఆటంకం కలిగించే విధంగా తగు చర్యలు తీసుకొని ఉన్నట్లు రామకృష్ణాపురం గ్రామస్తులు స్పష్టం గా చెప్పారు. కోట్లాది రూపాయల విలువైన భూములను అతి తక్కువ ధరలకు తమ గ్రామస్తులు గ్రీన్ ఫీల్డ్ హైవే కోసం దారా దత్తం చేశారని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు కురుగుట్ల రవీందర్ రెడ్డి పిన్నెల్లి శ్రీనివాస్ శెట్టి మోహన్ రావు అన్నారు. తమ గ్రామాల్లో భూములు తీసుకునే క్రమంలో బోనకల్లు రోడ్డుని కలుపుతూ ఎగ్జిట్ పాయింట్ ఇస్తామని గ్రీన్ ఫీల్డ్ హైవే అధికారులు తమకు హామీ ఇచ్చారని ఇప్పుడు ఆ హామీని తుంగలో తొక్కి ఇష్ట రాజ్యాంగ నిర్మాణ పనులు చేపడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బోనకల్ రోడ్డు ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలను కలుపుతూ అతి తక్కువ కాలంలో గమ్యాలు చేరుకోవడానికి వీలుగా ఉండే మార్గమని ఇక్కడ ఎగ్జిట్ పాయింట్ ఇవ్వకుండా ఉండటం తమ గ్రామస్తులను గ్రీన్ ఫీల్డ్ అవే అధికారులు మోసం చేసినట్లేనని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్తుల అవసరాలను గుర్తించి ఇప్పటికైనా గ్రీన్ ఫీల్డ్ హైవే అధికారులు స్పందించి రామకృష్ణాపురం దామోస్మలాపురం గ్రామాల మధ్య ఎగ్జిట్ పాయింట్ ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు. లేని సమక్షంలో ఎట్టి పరిస్థితిలో గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను అడ్డుకొని తీరుతామని వారి హెచ్చరించారు. ఒకవైపు ప్రజాప్రతినిధుల విజ్ఞప్తులను గ్రామస్తుల విన్నపాలను పట్టించుకోకుండా గ్రీన్ ఫీల్డ్ అవే అధికారులు నియంత పోకడలతో నిర్మాణ పనులను చేపడుతూ ప్రజలకు అన్యాయం చేసే విధంగా చూస్తున్నారని ఈ విషయంలో తాము సహించబోవని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు. త్వరలో గ్రీన్ ఫీల్డ్ లైవ్ అధికారులు ఎగ్జిట్ పాయింట్ పై ఇప్పటికైనా స్పందించి తగు నిర్ణయం తీసుకోకపోతే చుట్టుపక్కల గ్రామాల ప్రజలతో కలిసి భారీ స్థాయిలో రాకపోకలను నిలిపివేయడం కాకుండా గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను నిలిపివేస్తామని వారు హెచ్చరించారు. ఇప్పటికే రామకృష్ణాపురం గ్రామ ప్రజలు రామకృష్ణాపురం వద్ద సిక్స్ లైన్ రైల్వే నిర్మాణ పనులు సాగడంతో గ్రామానికి వెళ్లాలంటే అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. అది గాక ఇప్పుడు గ్రీన్ ఫీల్డ్ హైవే ఎగ్జిట్ పాయింట్ కూడా ఇవ్వకపోవడంతో గ్రామస్తులు ఆందోళన చేస్తున్నారు. ఇప్పటికైనా గ్రీన్ ఫీల్డ్ అవే అధికారులు స్పందించి వీలైనంత త్వరగా ఎగ్జిట్ పాయింట్ కు చర్యలు తీసుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని రామకృష్ణాపురం చుట్టుపక్కల గ్రామాల ప్రజలు హెచ్చరిస్తున్నారు.

కాబట్టి ప్రజాప్రతినిధుల విన్నపాలను గ్రామస్తుల విజ్ఞప్తులను దృష్టిలో పెట్టుకొని ధంసలాపురం వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవేకు ఎగ్జిట్ పాయింట్ ఇవ్వాలని తదితర గ్రామాల ప్రజలు వెన్నవిస్తున్నారు. తెలంగాణ డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరావు ఎంపీ నామ నాగేశ్వరరావు చొరవ చూపి గ్రీన్ ఫీల్డ్ హైవే కి ఎగ్జిట్ పాయింటు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఎమ్మెల్యే రాగమయిని సన్మానించిన
# గురుస్వామి కుటుంబసభ్యులు



**తల్లాడ, మార్చి 6 (ప్రజా జ్యోతి న్యూస్):**

సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయిదయానంద్ ని పస్తం గురుస్వామి దంపతులు కుటుంబ సమేతంగా ఆమెను సన్మానించారు. బుధవారం తల్లాడ లో సిసిరోడ్డు ప్రారంభోత్సవానికి హాజరైన ఆమెను దేవాలయం వద్ద శాలువాలతో సన్మానించి సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మా ప్రాంతంలో సీసీ రోడ్లు లేక అనేక అవస్థలు పడుతున్నామని, దీన్ని గుర్తించి సీసీ రోడ్డు మంజూరు చేసినందుకు ఆమెకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దిరామయ్య, సత్తిబాబు, పలువురు నాయకులు ఉన్నారు.

# రేపు ఎస్ఆర్ కన్వెన్షన్ లో మహిళా దినోత్సవ వేడుకలు

**ఖమ్మం అర్బన్ మార్చి 6 ప్రజా జ్యోతి**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో ఈనెల ఏడవ తేదీన గురువారం ఉదయం పది గంటలకు మహిళాదినోత్సవ వేడుకలను నిర్వహించనున్నారు. కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం శక్తి సూపర్ షీ జిల్లా కోఆర్డినేటర్ హారిక నాయుడు ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరగనున్నాయి. ఈ మేరకు ఆమె బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. వేడుకల్లో భాగంగా మహిళామణులకు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ మహిళా నేతలు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆమె కోరారు.

# మహిళా పోరాటాలకు స్ఫూర్తినిచ్చిన ...(మొదటిపేజీ తరువాయి)






మనుధర్మ భావజాలాన్ని ప్రచారం చేస్తున్నటువంటి ప్రభుత్వాల నీడలో మహిళలకు రక్షణ లేదని సోషలిజం సాధించినప్పుడే నిజమైన మహిళా విముక్తి కలుగుతుందని అన్నారు శ్రామిక మహిళలు చాలీచాలని వేతనాలతో గౌరవ వేతనాల పేరుతోనే శ్రమదోపిడికి గురవుతున్నారని శ్రామిక మహిళలకి కనీస వేతనాలు 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు అదేవిధంగా గ్రామాల్లోని పేద మహిళలు ఉపాధి పనుల కోసం వందల మైళ్ళు వలస వెళ్లి పని చేసుకోవాల్సిన దౌర్భాగ్యం పరిస్థితి నేటికి కొనసాగుతుందని ఉపాధి పని చేస్తున్నటువంటి పేదలకు వేతనాలు సరిగా అమలు కాని పరిస్థితి కనీసం రోజుకు 100 రూపాయలు కూడా గిట్టని పరిస్థితిలు ఉన్నాయని, మహిళలకి ఆత్మగౌరవం ,సమాన పనికి సమాన వేతనం, వివక్ష లేని సమాజం రావాలంటే మహిళలందరూ ఐక్యంగా పోరాడితే తప్ప సాధించలేమని అన్నారు. మహిళా దినోత్సవ స్ఫూర్తితో శ్రామిక మహిళలు మధ్యతరగతి పేద మహిళలు ఐక్యంగా మహిళా హక్కుల కోసం పోరాడాలని నినదించారు. ఆనాడు వీర తెలంగాణ సాయుధ పోరాటంలో భూమికోసం పోరాడిన వీరనారి ఐలమ్మ, అతి చిన్న వయసులో తుపాకీ పట్టి వెట్టి చాకిరికి వ్యతిరేకంగా దొర గడీల పాలనకి స్వస్తి పలికే విధంగా పోరాడినటువంటి మల్లు స్వరాజ్యం గారి స్ఫూర్తితోనే మహిళలంతా హక్కులకై పోరాడాలని అన్నారు మహిళా దినోత్సవం అంటే వేడుకలు చేసుకుంటూ ఆడంబరంగా జరుపుకునే వేడుక కాదని మహిళా దినాన్ని హక్కుల సాధన దినంగా హక్కుల పరిరక్షణ దినంగా, హక్కులు కాపాడుకునే విధంగా, కొత్త మహిళా చట్టాలని రూపొందించుకునే విధంగా పోరాట దినంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళలందరూ జరుపుకోవాలని అన్నారుఈ ఈ సదస్సులో సిఐటియు జిల్లా కార్యదర్శి కళ్యాణ వెంకటేశ్వరరావు అధ్యక్షులు తుమ్మ విష్ణు, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు మెరుగు రమణ నాగ సులోచన పయ్యావుల ప్రభావతి %ూఔఖీ% రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పద్మావతి, ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు %జూ%. రమణ, ఐద్వా నాయకులు అమరావతి, కుమారి, రజిత, అజిత, విజయ ,బిబి ,పావని, అరుణ ,రమ తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన వీర కాశీపట్నం శివాలయం

తిరుమలాయపాలెం, మార్చి 6, ప్రజా జ్యోతి :



తిరుమలాయపాలెం మండలంలోని పిండిప్రోలు గ్రామ శివారులో శ్రీ వీర కాశీపట్నం విశాలాక్షి అన్నపూర్ణ సమేత ద్వాదశి జ్యోతిర్లింగ విశ్వేశ్వర స్వామి దేవస్థానం శివాలయం విద్యుత్ దీపాల అలంకరణతో ముస్తాబైనది పిండిప్రోలు గ్రామంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీ వీర కాశీపట్నం లో మహాశివరాత్రి వేడుకలను అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహిస్తున్నట్లు దేవాలయ వ్యవస్థాపకులు కాశి పట్నం పీఠాధిపతి దేవాలయ ధర్మకర్తలు చైర్మన్ పూజారి మడికంటి వీరభద్ర స్వామి, సుగుణ (గురుమాత), మడి కంటి శంకర్ గురు స్వామి, నాగమణి ధర్మపత్ని వారిచే శివాలయం లో మహాశివరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మార్చి 8 తేదీన శుక్రవారం ఉదయం 3 గంటల నుండి పంచామృత అభిషేకం సాయంత్రం 6 గంటలకు శివపార్వతుల ఉత్సవమూర్తులకు పంచామృత అభిషేకాలు నియమించబడును రాత్రి 8.30 ని లకు శివపార్వతుల కళ్యాణం నిర్వహించబడుతుందని స్వామి వారికి పంచామృతం అభిషేకం నిర్వహించబడును రాత్రి 12 గంటల లింగోద్భ లింగోద్ధ వ కార్యక్రమం నిర్వహించబడును పూజా సామాగ్రి లడ్డు ప్రసాదం దేవాలయం నందు లభించబడును శివపార్వతుల కళ్యాణం లో పీటల మీద కూర్చుని దంపతులు దేవస్థానం నిర్వాహకులను సంప్రదించగలరు దీనిలో భాగంగా మహాశివరాత్రి ఉత్సవాలను అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ ధర్మకర్త పూజారి మడి కంటి వీరభద్ర స్వామి కోరారు.

## కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న), రాయల నాగేశ్వరరావు ఆశయాన్ని కొనసాగిద్దాం

తిరుమలాయపాలెం, మార్చి 6, ప్రజా జ్యోతి :



మార్చి 9న ప్రతిఘటన పోరాటయోధుడు రాయల సుభాష్ చంద్రబోస్, రాయల నాగేశ్వరరావుల వర్ధంతి సభలను జయప్రదం చేయాలని సిపిఐ, ఎంఎల్ మాస్ లైన్ తిరుమలాయపాలెం మండల కమిటీ సమావేశం పిండిప్రోలు రాయల వెంకటనారాయణ భవనంలో సిపిఐ, ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకుడు కామ్రేడ్ యడ్లపల్లి నవీన్ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకుడు కామ్రేడ్ గుర్రం అచయ్య పాల్గొని మాట్లాడుతూ రాయల సుభాష్ చంద్రబోస్ 45 సంవత్సరాలుగా ప్రజల కోసం ఆదివాసీల కోసం ఈ దేశంలో దోపిడి పీడనాలకు వ్యతిరేకంగా అలుపెరగని పోరాటం చేసిన నాయకుడు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) ఎనిమిదవ వర్ధంతిని. పిండిప్రోలు గ్రామానికి ఎనలేని సేవలు చేసి గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషించి నాలుగు సార్లు సర్పంచిగా, ఎంపీటీసీగా ప్రజాప్రతినిధిగా పిండిప్రోలు ప్రజలకు అభివృద్ధి ప్రదాతగా పేరు పొందిన కామ్రేడ్ రాయల నాగేశ్వరరావు మరణం నేటికీ సంవత్సరం అవుతున్న సందర్భంగా. మార్చి 9న వర్ధంతి సభలు పిండిప్రోలు గ్రామంలో జరపాలని అదేవిధంగా, రాష్ట్రవ్యాప్తంగా జరపాలని, గుర్రం అచ్చయ్య అన్నారు. ఈ వర్ధంతి సభలకు సిపిఐ, ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కార్యదర్శి కామ్రేడ్ ప్రదీప్ సింగ్ ఠాగూర్, పోటు రంగారావు, కే రామ, గోకినపల్లి వెంకటేశ్వరరావు, తదితరులు హాజరవుతారని అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పాలేరు డివిజన్ కార్యదర్శి జిల్లా నాయకుడు కామ్రేడ్ బండెల వెంకయ్య, ఖమ్మం జిల్లా నాయకుడు కామ్రేడ్ కమ్మ కోమటి నాగేశ్వరరావు, తిమ్మిడి హనుమంతరావు, పుసులూరి పుల్లయ్య, పులిగుజ్జు వెంకటస్వామి, బానోతు శంకర్, గొడుగు విజయ్, ఆరంపల వెంకన్న, గోకినపల్లి పల్లి సరోజన, కలపాల జయమ్మ, రాయింల్ల చిరంజీవి, మండల వెంకటేశ్వర్లులు పాల్గొన్నారు.

## విద్యా కమిషన్ పేరుతో కాలయాపన చేయకుండా విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం స్పష్టమైన ప్రణాళికను విడుదల చేయాలి

### పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు పి.మహేష్




ఖమ్మం అర్బన్ మార్చి 6 ప్రజా జ్యోతి

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్ యు ముఖ్య కార్యకర్తల సమావేశం లెనిన్ నగర్ న్యూడెమొక్రసీ పార్టీ ఆఫీసులో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు పి.మహేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యా కమిషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. అయితే ప్రభుత్వ విద్యారంగం కనీస మౌలిక సదుపాయాలు లేక కునారిల్లుతుందని అన్నారు. విద్యా కమిషన్ కు కాలపరిమితి పెట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ స్కూల్స్ లో స్కావెంజర్స్, ఉపాధ్యాయుల కొరత ఉందని జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలు కనీస సదుపాయాలు విద్య మొత్తం నిర్వీర్యం అయిపోయిందని అన్నారు. ప్రభుత్వ స్కూల్స్ కాలేజీల్లో కనీసం మరుగుదొడ్లు, మంచినీరు, చాక్ పీస్ ఇవ్వలేని స్థితి నేడు నెలకొందని అన్నారు. ఇలాంటి మౌలిక సదుపాయాలు కల్పనా కూడా విద్యా కమిషన్కు ముడి పెట్టకుండా వెంటనే సమస్యలు పరిష్కరించాలని కోరారు. విద్యా కమిషన్ ద్వారా కార్పొరేట్ విద్యా సంస్థలను నిర్మూలించే విధంగా కార్యచరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 25 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, డీఎస్సీ నోటిఫికేషన్ లో ఉపాధ్యాయ పోస్టులను పెంచాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 7500 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ పెండింగ్లో ఉన్నాయని వీటిని వెంటనే విడుదల చేయాలని అన్నారు. సంక్షేమ హాస్టల్, ఆశ్రమ పాఠశాలల బిల్లులు కూడా పెండింగ్లో ఉన్నాయని దీని ద్వారా పేద, మధ్య తరగతి, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు తీవ్రమైన అవస్థలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 11న ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనకు వస్తున్నారని, ముఖ్యమంత్రి పర్యటన లోపు ఖమ్మం జిల్లాకు కేటాయించిన యూనివర్సిటీని పూర్తిస్థాయిలో నిర్మించే విధంగా, పాలేరు జేఎన్టీయూ కాలేజీని అన్ని సౌకర్యాలు కల్పించి అందుబాటులోకి తేవాలని వీటి మీద స్పష్టమైన వైఖరి ప్రకటించాలని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో .పి డి ఎస్ యు జిల్లా నాయకులు సాగర్ గోపి.సర్వేందర్ మణికంఠ ప్రభు గాంధీ ఆర్కే పాల్గొన్నారు.

## 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఫాసిస్ట్ బీజేపీని ఓడించండి

### సి పి ఐ (ఎం ఎల్) మాస్ లైన్

ఖమ్మం మార్చి 6 ప్రజా జ్యోతి.

మూడు విప్లవ సంస్థల - సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా 3 రోజుల చారిత్రాత్మక ఐక్యతా సదస్సు, గొప్ప తెలంగాణ సాయుధ పోరాటం (1946-51) మరియు నక్సల్బరీ తరహా విప్లవాత్మక ప్రజా పోరాటానికి కేంద్రమైన ఖమ్మంలో జరిగిన %జూ×(మీా%) విప్లవాత్మక చొరవ మరియు %ూజజ జూ×(మీా%) మార్చి 5 సాయంత్రం విజయవంతంగా ముగిసింది. కొత్త పార్టీ సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ఏకంగా అఖిల భారత శ్రామికవర్గ కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటుకు కృషి చేస్తామని, ఐక్యంగా పోరాడాలని, తక్షణ కర్తవ్యంగా అన్ని ఫాసిస్టు వ్యతిరేక శక్తులతో ఏకమై 2024 ఎన్నికల్లో ఫాసిస్ట్ బీజేపీ-ఆర్ఎస్ఎస్ను ఓడించాలని ప్రతిజ్ఞ చేసింది. ప్రతినిధులు కూలంకషంగా చర్చించిన తర్వాత ఈ మూడు పత్రాలు - కొత్త ప్రజాస్వామ్య విప్లవం, పార్టీ రాజ్యాంగం మరియు రాజకీయ తీర్మానం అనే మూడు పత్రాలను సమావేశం ఆమోదించింది. 21 మంది సభ్యుల సెంట్రల్ కమిటీ, 9-సభ్యుల పొలిట్బ్యూరో మరియు 3-సభ్యుల కంట్రోల్ కమీషన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కామ్రేడ్ ప్రదీప్ సింగ్ ఠాకూర్ (పశ్చిమ బెంగాల్) ప్రధాన కార్యదర్శిగా మరియు కామ్రేడ్ సుభాష్ దేబ్ (త్రిపుర) మరియు కామ్రేడ్ పోటు రంగారావు (తెలంగాణ) సంయుక్త కార్యదర్శులుగా ఎన్నికయ్యారు. కంట్రోల్ కమిషన్ చైర్మన్గా కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ఎన్నికయ్యారు.

**సమావేశం ఈ క్రింది తీర్మానాలను ఆమోదించింది:**

జియోనిస్ట్ ఇజ్రాయెల్ రాజ్యం ద్వారా జరిగిన మారణహోమ దురాక్రమణకు వ్యతిరేకంగా పాలస్తీనా ప్రజలతో కలిసి నిలబడండి. మణిపూర్లో మెయితీకి వ్యతిరేకంగా ఫాసిస్ట్ బిజెపి-ఆర్ఎస్ఎస్ పాలన ప్రాయోజిత హింసను ఖండించండి.




కామ్రేడ్ జి ఎన్ సాయిబాబా మరియు ఇతరులపై కేసును ముంబై కొట్టివేసిందని ఎక్స్ప్రెస్ బిగ్ రిలీఫ్

అతను చాలా సంవత్సరాలుగా నిర్బంధించబడినందుకు భారత ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని హైకోర్టు మరియు మేము డిమాండ్ చేస్తున్నాము.

భారతీయ సమాజంలోని శ్రామిక, కర్షకులు, అణగారిన వర్గాల ప్రజలందరి పోరాటాలకు అండగా నిలవాలని నిర్ణయించారు.

వైజాగ్ స్టీల్ ప్లాంట్ స్థాపన కోసం తెలుగు ప్రజలు కూడా తమ ప్రాణాలను అర్పించిన ప్రైవేటీకరణను వ్యతిరేకించండి. కొత్త పార్టీ, %జూ×(మీా%) మాస్ లైన్ కేరళ, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బీహార్, జార?ండ్, అస్సాం, త్రిపుర, పశ్చిమ బెంగాల్ మరియు ఒడిశాలో కార్యవర్గాలను కలిగి ఉంది అని వారు అన్నారు.

## మహిళల హక్కులను హరించివేసే బిజెపి మతోన్మాద విధానాలను ప్రతిఘటిద్దాం

**ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి షబానా**

జనగామ, మార్చి 06 (ప్రజాజ్యోతి):- మహిళల హక్కులను హరించి వేసే బిజెపి మతోన్మాద విధానాలను గటించాలని ప్రతిఘటించాలని మహిళల స్వేచ్ఛ సమానత్వం రక్షణ కోసం ఉద్యమించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి షబానా పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఐద్వా కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా సమావేశం ఐద్వా పట్టణ అధ్యక్షురాలు కొండ వరలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి షబానా సిఐటియుజిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజులు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నది. కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం మతోన్మాద విధానాలను వేగవంతం చేసింది. అన్నారు.